క్లుప్తంగా

వైభవంగా ఆలయ బ్రహ్మోత్సవాలు

తలకొండపల్లి: మండల పరిధిలోని చెన్నారం సమీపంలో వెలిసిన మల్లప్పగుట్ట మల్లికార్జున స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు రెండోరోజు శుక్రవారం వైభవంగా నిర్వహించారు. గణపతి పూజ, అభిషేకం, ఏకాదశ రుద్రాభిషేకం, చండీహోమం, శివగీతా కార్యక్రమం, రాత్రి దేవుడి సేవ, తదితర పూజా కార్యక్రమాలు చేపట్టారు. సుదర్శన్‌రెడ్డి, లక్ష్మీ దంపతులు చండీహోమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హైదరాబాద్, శంషాబాద్, షాద్‌నగర్, తదితర పట్టణాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఆలయ నిర్వాహకులు భక్తులకు ఇబ్బందులు లేకుండా సదుపాయాలు కలిపించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు, మాజీ సర్పంచ్ పాండయ్య, ప్రధాన కార్యదర్శి మల్లారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్ స్వప్న, భాస్కర్‌రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ రమేశ్‌నాయక్, పెంటారెడ్డి, బుచ్చిరెడ్డి, నారాయణ్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, అశోక్, భక్తులు పాల్గొన్నారు.

శివ దీక్షలు పవిత్రమైనవి

ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్ రాఘవేందర్‌రెడ్డి



రాఘవేందర్‌రెడ్డిని సన్మానించిన మాలధారణ స్వాములు

తలకొండపల్లి: శివ దీక్షలు పవిత్రమైనవని ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి అన్నారు. దీక్షలతో క్రమశిక్షణ అలవాటుపడి ఏకాగ్రత పెరుగుతుందన్నారు. మండల పరిధిలోని మెదక్‌పల్లిలో శుక్రవారం నిర్వహించిన శివస్వాములు పడిపూజకు రాఘవేందర్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఆయన్ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు ధరణి శివశంకర్‌రెడ్డి, అనురాధా నరేందర్‌గౌడ్, ఫౌండేషన్ సభ్యులు రాఘవేందర్ యాదవ్, భరత్, శివ, విజయ్, తదితర శివ స్వాములు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతుల ప్రదానం



తలకొండపల్లి జట్టుకి చెక్కు, షీల్డ్ అందజేస్తున్న జెడ్పీటీసీ దశరథ్‌నాయక్

కడ్తాల్: మండల పరిధిలోని రేఖ్యాతండాలో సేవాలాల్ జయంతి సందర్భంగా నిర్వహించిన జిల్లా స్థాయి క్రికెట్ పోటీల్లో తలకొండపల్లి జట్టు విజేతగా నిలిచింది. ఈ మేరకు శుక్రవారం బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జెడ్పీటీసీ దశరథ్‌నాయక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తలకొండపల్లి జట్టుకు సర్పంచ్ హరిచంద్‌నాయక్ రూ.40,116 నగదుతో పాటు, షీల్డ్ అందజేయగా, రన్నరప్ జట్టు రేఖ్యతండాకు కృష్ణనాయక్ రూ.20,116 నగదుతో పాటు, షీల్డ్‌ను జెడ్పీటీసీ దశరథ్‌నాయక్‌తో కలిసి అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు హరిచంద్‌నాయక్, సులోచన సాయిలు, ఎంపీటీసీలు మంజుల చంద్రమౌలి, లచ్చిరామ్‌నాయక్, సింగిల్‌విండో డైరెక్టర్ సేవ్యానాయక్, నాయకులు కృష్ణనాయక్, రమేశ్, చెన్నయ్య, జంగయ్య, శక్రు పాల్గొన్నారు.

ప్రాచీన కళలను కాపాడుకుందాం

తలకొండపల్లి: అంతరించిపోతున్న ప్రాచీన కళలను కాపాడుకుందామని ఐక్యతా ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ సభ్యుడు వరప్రసాద్‌రెడ్డి అన్నారు. కనుమరుగవుతున్న కళలను కళకారులు ప్రదర్శించడం అభినందనీయమన్నారు. మండల పరిధిలోని చుక్కాపూర్‌లో యాదవులు భ్రమరాంబ మల్లిఖారున స్టేజీ నాటకాన్ని వేయనున్నారు. ఈ మేరకు యాదవ సంఘం అధ్యక్షుడు కాగుల శేఖర్ ఆధ్వర్యంలో యాదవులు స్టేజి నాటకానికి ఆర్థిక సాయం అందజేయాలని కోరడంతో ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డిని కలిశారు. తక్షణమే స్పందించిన రాఘవేందర్‌రెడ్డి రూ.35,000 ప్రకటించగా వరప్రసాద్‌రెడ్డి శుక్రవారం శేఖర్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం అధ్యక్షుడు శేఖర్, కార్యదర్శి శ్రీశైలం, భిక్షపతి, దశరథం, రమేశ్, ఫౌండేషన్ సభ్యుడు రాఘవేందర్ యాదవ్, నరేందర్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

పెళ్లి విందులో రక్తదాన శిబిరం

మొయినాబాద్ రూరల్: పెళ్లి విందులో రక్తదాన శిబిరం నిర్వహించడం అభినందనీయమని మొయినాబాద్ సీఐ లక్ష్మారెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంజర్ల ప్రకాష్, నక్కలపల్లి జంగారెడ్డి అన్నారు. మండలంలోని అమ్డాపూర్‌లో ఎన్కెపల్లి ప్రభాకర్‌యాదవ్ ఆధ్వర్యంలో శుక్రవారం రక్తదాన శిబిరం ఏర్పాటుకు సిద్ధమయ్యారు. ఈ శిబిరాన్ని తన పెళ్లి విందులో కొనసాగించాలని వరుడు కృష్ణయాదవ్, వధువు కీర్తికుమారి కోరారు. వారి కోరిక మేరకు రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. 40మంది రక్తదానం చేసినట్లు నిర్వాహకులు ఎన్కెపల్లి ప్రభాకర్‌యాదవ్ తెలిపారు. గ్రామానికి చెందిన ప్రభాకర్ యాదవ్ 35 సార్లు రక్తదానం చేసి అవార్డు పొందడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ బూరు రవళి. మాజీ ఎంపీటీసీ బాత్కు అంతయ్య, యాదవ సంఘం అధ్యక్షుడు వెంకటయ్య, నాయకులు లక్ష్మీపతి యాదవ్ పాల్గొన్నారు.

ఘనంగా సీఎం జన్మదిన వేడుకలు

ఇబ్రహీంపట్నం, కల్వకుర్తి నియోజకవర్గాల పరిధిలో సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు. ఆయా నియోజకవర్గాల్లో బీఆర్‌ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, పార్టీ శ్రేణులు కేక్ కట్ చేశారు. టపాసులు కాల్చుతూ.. మిఠాయిలు పంపిణీ చేశారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. గ్రామాలు, పట్టణాలు తేడా లేకుండా ఫ్లెక్సీలు, పోస్టర్లు, జెండాలతో గులాబీ వనాన్ని తలపించాయి.

–ఇబ్రహీంపట్నం, ఆమనగల్లు జోన్ బృందం



ఇబ్రహీంపట్నం: కేసీఆర్ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి వృద్ధుడికి తినిపిస్తున్న ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి



మంచాల: మంచాలలో కేక్ కట్ చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



ఆమనగల్లు: కేక్ కట్‌చేస్తున్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ తదితరులు



కడ్తాల్: యాదాద్రిలో ఆలేరు ఎమ్మెల్యే సునీతతో కలిసి కేక్ కట్ చేసిన సర్పంచ్ లక్ష్మీనర్సింహారెడ్డి



కడ్తాల్‌లో..



తలకొండపల్లిలో..



మాడ్గులలో..

ప్రజా సంక్షేమానికి వినూత్న పథకాలు

కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

ఆమనగల్లు: దళితుల ఆర్థికాభివృద్ధికి సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న దళితబంధు పథకం దేశానికే ఆదర్శంగా నిలిచిందని కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అన్నారు. మండల పరిధిలోని కోనాపూర్ గ్రామంలో శుక్రవారం దళితబంధు పథకంలో భాగంగా కంబాలపల్లి పెంటయ్యకు మంజూరైన ట్రాక్టర్‌ను ఎమ్మెల్యే అందించారు. ఈ సందర్భంగా కేసీఆర్ జన్మదిన కేకును టీఆర్‌ఎస్ నాయకులతో కలిసి ఎమ్మెల్యే కట్‌చేశారు. అనంతరం ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యంగా వినూత్న పథకాలు అమలు చేస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పానుగోటి అర్జున్‌రావ్, సర్పంచ్ కడారి మల్లమ్మ, మాజీ సర్పంచ్ యాదయ్య, ఎంపీటీసీ సభ్యురాలు సరిత పంతునాయక్, స్థానిక నాయకులు సంజీవ, కంబాలపల్లి రవి, రాజు, జంగయ్య, మహేందర్, శ్రీశైలం, శివ తదితరులు పాల్గొన్నారు.



లబ్ధిదారుడికి ట్రాక్టర్ అందజేస్తున్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

బాగోగులు తెలుసుకునేందుకే..

- ప్రగతి నివేదన యాత్ర
- బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు మంచిరెడ్డి ప్రశాంత్‌రెడ్డి

ఇబ్రహీంపట్నం రూరల్: ఓట్లు అడిగేందుకు కాదు.. ఓటర్ల బాగోగులు తెలుసుకునేందుకే ప్రగతి నివేదన యాత్ర చేపట్టానని బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు మంచిరెడ్డి ప్రశాంత్‌కుమార్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పోల్కంపల్లి అనుబంధ గ్రామాలైన జాజోనిబావి, మన్నెగూడలో పాదయాత్ర కొనసాగింది. ఈ సందర్భంగా ఆయన ఆయా గ్రామాల్లో పార్టీ జెండాలు ఆవిష్కరించారు. అనంతరం ఇంటింటికి తిరుగుతూ సమస్యలు, సంక్షేమ పథకాలపై ప్రజల మనోగతాన్ని తెలుసుకున్నారు. ప్రభుత్వం పథకాలను వివరించారు. మన్నెగూడలో సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణం కోసం రూ.3 లక్షలు మంజూరు, అంగన్‌వాడీ కేంద్రం, పాఠశాలలో మౌలిక వసతులు కల్పనకు రూ.2 లక్షల చొప్పున మంజూరు చేసినట్లు తెలిపారు. త్వరలోనే ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి నుంచి ప్రొసీడింగ్‌లు అందజేస్తామని హామీ ఇచ్చారు .

ఘనంగా సీఎం జన్మదిన వేడుకలు

మన్నెగూడ, జాజోనిబావి గ్రామాల్లో ప్రశాంత్‌రెడ్డి బస చేసే ప్రదేశంలో సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీపీ కృపేష్, వైస్ ఎంపీపీ ప్రతాప్‌రెడ్డి,బీఆర్‌ఎస్ అధ్యక్ష, కార్యదర్శులు బుగ్గ రాములు, భాస్కర్‌రెడ్డి, సర్పంచ్ ఆండాలు, ఎంపీటీసీ సభ్యురాలు మంగ, పీఏసీఎస్ చైర్మన్ రాజశేఖర్‌రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ వెంకటేశ్, నాయకులు దానయ్య, ధన్‌రాజ్, ప్రసాద్‌గౌడ్, బాలు, వినోద్ రెడ్డి, రవీందర్‌రెడ్డి, యాదగిరిరెడ్డి, మల్లేశ్, శ్రీనివాస్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మన్నెగూడలో ప్రజా సమస్యలు తెలుసుకుంటున్న ప్రశాంత్‌రెడ్డి

ఉపాధ్యాయులపై నిర్లక్ష్య వైఖరి

ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రవీణ్‌కుమార్

ఆమనగల్లు: ప్రభుత్వం ఉపాధ్యాయులపై నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తోందని ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రవీణ్‌కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన మండల పరిధిలోని ఆకుతోటపల్లి జెడ్పీహెచ్‌ఎస్, ఆమనగల్లు బాలుర, బాలిక జెడ్పీహెచ్‌ఎస్‌లు, కస్తూర్బాగాంధీ విద్యాలయాల్లో ఎస్టీయూ అభ్యర్థికి మద్దతుగా ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉపాధ్యాయులంతా భుజంగరావుకు మద్దతుగా ఓటేయాలని కోరారు. పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. పండిట్, పీఈటీ పోస్టులను అప్‌గ్రేడ్ చేయడంలో, చిత్తశుద్ధితో బదిలీలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు సుధాకర్, జిల్లా కోశాధికారి బాలనర్సింహులు, మాజీ అధ్యక్షుడు కసిరెడ్డి పురుషోత్తంరెడ్డి, నాయకులు రామలక్ష్మయ్య, శ్రీనివాస్, పరమేశ్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



ఆమనగల్లు జెడ్పీ హెచ్‌ఎస్‌లో ఎస్టీయూ ఎన్నికల ప్రచారం

క్రీడలతో మానసికోల్లాసం



మహనీయుల స్మారక క్రికెట్ టోర్నీని ప్రారంభిస్తున్న దశరథ్‌నాయక్ తదితరులు

జెడ్పీటీసీ సభ్యుడు దశరథ్‌నాయక్

కడ్తాల్: క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని జెడ్పీటీసీ సభ్యుడు జర్పుల దశరథ్‌నాయక్ అన్నారు. అంబేడ్కర్ యువజన సంఘాల మండల అధ్యక్షుడు సిద్ధిగారి దాస్ ఆధ్వర్యంలో 'మహనీయుల స్మారక' క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నారు. ఈ పోటీలను శుక్రవారం జెడ్పీటీసీ దశరథ్‌నాయక్, సింగిల్ విండో చైర్మన్ వెంకటేశ్‌గుప్తా, టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పరమేశ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ మాట్లాడుతూ.. యువత క్రీడలు, చదువు, సామాజిక సేవలో ముందుండాలన్నారు. గ్రామీణ స్థాయి క్రీడాకారులను వెలికితీసేందుకు స్వచ్ఛంద సంస్థలు, నాయకులు, ప్రజాప్రతినిధులు సహకరించాలన్నారు. క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు లచ్చిరామ్‌నాయక్, రైతుబంధు అధ్యక్షుడు నర్సింహ, నాయకులు అంజి, శ్రీకాంత్, రాజు, మహేశ్, కుమార్, రామకృష్ణ, శివ, కృష్ణ, రాజు, శ్రీను, సురేశ్, సత్యం, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినికి ఫీజు చెల్లింపు

తలకొండపల్లి: పేదింటి విద్యార్థిని చదువుకు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, జెడ్పీటీసీ సభ్యుడు ఉప్పల వెంకటేశ్ ఆర్థిక సహకారం అందించేందుకు ముందుకు వచ్చారు. మండల పరిధిలోని గట్టు ఇప్పలపల్లికి చెందిన మమత ఫీజులు చెల్లించేందుకు ఆర్థికంగా ఇబ్బంది పడుతోంది. దీంతో ఆమె వైస్ ఎంపీపీ శ్రీనివాస్‌రెడ్డి సహకారంతో హైదరాబాద్‌లోని జెడ్పీటీసీ వెంకటేశ్‌ను కలుసుకుని ఆర్థిక సహకారం కోరింది. దీంతో ఆయన వెంటనే ఆమె చదువులకు అయ్యే ఖర్చు మొత్తాన్ని ట్రస్టు నుంచి అందజేస్తానని చెప్పారు. ఈ మేరకు ఆమెకు శుక్రవారం ట్రస్టు సభ్యులు రూ.15వేల చెక్కు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జంగమ్మ, మైసయ్య, లక్ష్మయ్య, బాబురెడ్డి, భాస్కర్ పాల్గొన్నారు.

మైసిగండిలో మహాశివరాత్రి

ప్రారంభమైన ఉత్సవాలు

కడ్తాల్: మండల పరిధిలోని మైసిగండి గ్రామంలోని శివరామాలయాల్లో కాశీవిశ్వనాథ స్వామి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు శుక్రవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఆలయ సంప్రదాయం ప్రకారం ఉత్సవాలను ప్రారంభించారు. తొలిరోజు ఆలయంలో విఘ్నేశ్వర పూజ,, ధ్వజారోహణ, కళశపూజ కార్యక్రమాలను నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున హాజరై ప్రత్యేక అభిషేకాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ స్నేహలత, ఫౌండర్ ట్రస్టీ శిరోలి ఆలయ నిర్వాహకులు భాస్కర్‌నాయక్, ఆలయ అర్చక సిబ్బంది, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ముస్తాబైన నందీశ్వరాలయం

యాచారం: మహాశివరాత్రి ఉత్సవాలకు నందివనపర్తి గ్రామంలోని నందీశ్వరాలయం ముస్తాబైంది. గ్రామంలోని నందీశ్వరాలయంలో పాటు స్వయంభు శివాలయం, ఓంకారేశ్వరాలయాల్లో సర్పంచ్ కంబాలపల్లి ఉదయశ్రీ ప్రత్యేక ఏర్పాట్లు చేయించారు. అదే విధంగా గునుగల్ గ్రామంలోని శివాలయాన్ని ఉత్సవాలకు ముస్తాబు చేశారు.

అయ్యసాగంలో..

ఆమనగల్లు: రాంనుంతల గ్రామ పరిధిలోని అయ్యసాగరంలో వెలిసిన త్రిపురాంతకేశ్వరస్వామి ఆలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాలలో భాగంగా 2వరోజు శుక్రవారం స్వామివారికి అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవయజ్ఞం, లలిత సహస్రపారాయణం నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదానం చేశారు. ఉత్సవాలలో సర్పంచ్ సోన శ్రీనునాయక్, ఎంపీటీసీ సభ్యురాలు సరిత పంతునాయక్, ఆలయ కమిటీ సభ్యులు నర్సిరెడ్డి, మల్లప్ప, గోవింద్, యాదగిరిరెడ్డి, పంచాక్షరి, వైద్యనాథ్, జయంత్‌రెడ్డి, వీరాచారి, రమేశ్, భూషణ్ తదితరులు పాల్గొన్నారు.

ఏర్పాట్లు పూర్తి..

మాడ్గుల: మండలంలోని ఆర్కపల్లి, అవురుపల్లి, నల్లవారిపల్లి, తదితర గ్రామాల్లోని శివాలయాలను మహా శివరాత్రి వేడుకలకు ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు ముస్తాబు చేశారు. ఆలయాలను రంగులు, విద్యుత్ దీపాలతో అలంకరించి వేడుకలకు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఆర్కపల్లి శ్రీ కాశీవిశ్వేశ్వరవీరాంజేన స్వామి ఆలయంలో శుక్రవారం గణపతిపూజ, ధ్వజారోహణం నిర్వహించి వేడుకలను ప్రారంభించారు. ఆర్కపల్లి, అవురుపల్లి ఆలయాలలో మహాశివరాత్రిని పురస్కరించుకుని శనివారం రాత్రి 12 గంటలకు శివపార్వతుల కల్యాణోత్సవం నిర్వహించనున్నారు. నల్లవారిపల్లి శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో గణపతి పూజ, నవగ్రహ పూజ, అభిషేకం, రుద్రహోమం, తదితర పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాలు నిర్వహించనున్నారు.



కడ్తాల్: ధ్వజారోహణ పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

అవకాశం ఇస్తే సమస్యలు పరిష్కరిస్తా

తపస్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏవీఎన్ రెడ్డి

మంచాల: ఒక్కసారి అవకాశం ఇవ్వండి ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కారం చేస్తామని తపస్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏవీఎన్ రెడ్డి అన్నారు. శుక్రవారం మంచాల మండల పరిధిలోని ఆరుట్ల మోడల్ స్కూల్, మంచాల బాలుర, బాలికల ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాల, నోముల బీసీ గురుకుల పాఠశాలలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తామని తెలిపారు. సీపీఎస్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. మార్చి 13న నిర్వహించే ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రమేశ్, మాజీ రాష్ట్ర అధ్యక్షుడు విష్ణువర్ధన్‌రెడ్డి, జిల్లా నాయకులు పున్న రమేశ్, శ్రీరాములు, యాదగిరి, రవీందర్, వెంకటేశ్, రాజవర్ధన్, శ్రీశైలం, మండల అధ్యక్ష, కార్యదర్శులు లలిత, సురేశ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్రం చొరవతోనే నిధులు



కార్నర్ మీటింగ్‌లో మాట్లాడుతున్న భాషా

బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొప్పు భాషా

అబ్దుల్లాపూర్‌మెట్: కేంద్ర ప్రభుత్వం చొరవతోనే గ్రామ పంచాయతీలకు, పురపాలక సంఘాలకు నిధులు విడుదలవుతున్నాయని బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొప్పు భాషా అన్నారు. అబ్దుల్లాపూర్ మెట్ మండలం కవాడిపల్లి, బలిజగూడ శక్తి కేంద్ర పరిధిలోని కవాడిపల్లి గ్రామంలో గురువారం రాత్రి 'ప్రజా గోస–బీజేపీ భరోసా' కార్నర్ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన భాషా మాట్లాడుతూ.. రాష్ట్రాభివృద్ధిలో కేంద్రప్రభుత్వం పాత్ర కీలకంగా ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్తా పార్టీ పటిష్టతకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. శక్తి కేంద్రం ఇన్‌చార్జి బుర్ర వీరాస్వామిగౌడ్ ఆధ్వర్యంలో నిర్వమించిన ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పోరెడ్డి అర్జున్‌రెడ్డి, జిల్లా నాయకులు పాపయ్యగౌడ్ , రంగా జంగమయ్య, గోవర్ధన్, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శులు బొడిగె సురేశ్‌గౌడ్, శీలోజు శ్రవణ్ చారి, బూత్ స్థాయి అధ్యక్షులు, సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



మాడ్గుల: స్వపరిపాలన దినోత్సవంలో విద్యార్థులు



ఆమనగల్లు: మంగళపల్లి ప్రభుత్వ పాఠశాలలో..

మాడ్గుల: మండల పరిధిలోని అప్పారెడ్డిపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థులు స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించుకున్నారు. పలువురు విద్యార్థులు ఒక్కరోజు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తమ తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఈ సందర్భంగా ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు, అదేవిధంగా గతంలో పాఠశాలలో విధులు నిర్వహించి ఇటీవల బదిలపై వెళ్లిన ఉపాధ్యాయులు విజయ, సోఫియాలకు ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. సర్పంచ్ పద్మ, ఎస్ఎంసీ చైర్మన్ రమేశ్, ప్రధానోపాధ్యాయులు కొండల్‌రెడ్డి, ఉపాధ్యాయులు రాజ్‌కుమార్‌రెడ్డి, గణేశ్, అనిత, రజిత, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆమనగల్లు: మండల పరిధిలోని మంగళపల్లి గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అలివేలు, ఉపాధ్యాయులు బన్సీలాల్, రామచందర్, హన్మంతు, శ్రీనునాయక్, విద్యార్థులు పాల్గొన్నారు.

అంధత్వ రహిత తెలంగాణే లక్ష్యం

ఆమనగల్లు: అంధత్వ రహిత తెలంగాణ ఏర్పాటుకు ప్రభుత్వం కంటి వెలుగు కార్యక్రమాన్ని చేపట్టిందని ఎంపీటీసీ సభ్యుల సంఘం మండల అధ్యక్షుడు దోనాదుల కుమార్ అన్నారు. శుక్రవారం ఆయన పోలెపల్లి గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ పరిక్షిత్ ఆధ్వర్యంలో ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బలరాం, ఉపసర్పంచ్ అంజన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ సుక్కమ్మ, పంచాయతీ కార్యదర్శి దేవేందర్, నాయకులు వెంకటయ్య, రాములయ్య, సుమతమ్మ, జయమ్మ, సైదులు, నవీన్, డా.మంజులాదేవి, వైద్యసిబ్బంది తిరుపతి రెడ్డి, నవీన్, ఆశ కార్యకర్తలు లలిత, పార్వతమ్మ, విజయ తదితరులు పాల్గొన్నారు. కేసీఆర్ జన్మదిన సందర్భంగా దోనాదుల కుమార్ కేక్ కట్‌చేసి ప్రజలకు పంపిణీ చేశారు.

కంటి వెలుగును వినియోగించుకోండి

తలకొండపల్లి: కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్‌లు గోపాల్‌నాయక్, చంద్రయ్య అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని హర్యానాయక్ తండా, చౌదర్‌పల్లిలో వైద్యులు, స్థానికులతో కలిసి కంటి వెలుగు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా గా వారు పలువురికి పరీక్షలు చేయించారు. అవసరమైన వారికి మందులు, కంటి అద్దాలు అందజేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మాజీ సభ్యుడు భగవాన్ రెడ్డి, కార్యదర్శి బాలరాజు, ప్రదీప్‌రెడ్డి, డాక్టర్లు సైదమ్మ, కల్పన, మల్లేశ్, హెచ్ఏలు రామచంద్రయ్య, మల్లయ్య, ఉప సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, స్కూల్ వైస్ చైర్మన్ మల్లయ్య, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



ఆమనగల్లు: పోలెపల్లిలో కంటి పరీక్షలు చేయించుకుంటున్న ఎంపీటీసీ కుమార్